తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
09, మే, 2026

# ఓటరు జాబితా
# మ్యాపింగ్ ప్రక్రియలో ప్రతి ఓటరు భాగస్వామ్యం కావాలి

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**
**- రానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్**

**సంగారెడ్డి, మే 08(జనంసాక్షి) :** (ఎస్ ఐ ఆర్)-- 2026 కార్యక్రమం పురస్కరించుకొని భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో 2002 ఓటరు జాబితాలో నమోదైన ప్రతి అర్హులైన ఓటరు తమ వివరాలను 2025 ఓటరు జాబితాతో మ్యాపింగ్ (అనుసంధానం) చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు.

ఓటరు జాబితాల ప్యూరిఫికేషన్, పారదర్శకత, ఖచ్చితత్వం కోసం ఈ ప్రక్రియ అత్యంత ముఖ్యమని ఆయన తెలిపారు. జిల్లాలోని ప్రతి ఓటరు తమ కుటుంబ సభ్యుల ఓటర్ ఐడి వివరాలతో సంబంధిత పోలింగ్ స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న బూత్ లెవల్ ఆఫీసర్ (బీూా) ను సంప్రదించి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయించుకోవాలని కోరారు. ప్రస్తుతం 2002 ఓటరు జాబితాలో నమోదైన ఓటర్ల వివరాలను 2025 ఓటరు జాబితాలో ఉన్న వివరాలతో సరిపోల్చి ధృవీకరించే కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ప్రతి కుటుంబం తమ ఇంటిలో ఉన్న ఓటర్లందరి ఓటర్ కార్డు వివరాలను ఒకేసారి బి ఎల్ ఓకు అందజేస్తే మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తవుతుందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఓటరు భాగస్వామ్యం ప్రజాస్వామ్య బలోపేతానికి ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బి ఎల్ ఓలు ఇంటింటి సందర్శనలు నిర్వహిస్తూ ఓటర్ల వివరాలను సేకరిస్తున్నారని, ప్రజలు వారికి పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి



చేశారు. ఎటువంటి సందేహాలు ఉన్నా సంబంధిత ఎన్నికల నమోదు అధికారులను లేదా బి ఎల్ ఓలను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

# మనోహరాబాద్ మండలంలో
# ముందుకు సాగని సాదాబైనమా

- సాదాబైనమాతో సతమతమవుతున్న రైతులు
- ఆర్ఓఆర్ తో ఆగమైతున్న చిన్న సన్నకారు రైతులు
- పట్టించుకోని జిల్లా రెవెన్యూ యంత్రాంగం
- కాగితాలకి పరిమితమవుతున్న జీవోలు నోటీసులు
- క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారుల పరిశీలన కరువు
- సాదాబైనమా పక్రియను వేగవంతం చేయాలని రైతు ఆవేదన






**మనోహరాబాద్ మే8 (జనంసాక్షి):**మనోహరాబాద్ మండలంలో ఇంకా ముందుకు సాగని సదాబైనామ ప్రక్రియ సాదా బైనమాలో తెల్ల కాగితాలపై రాసుకున్న భూ కొనుగోలు ఒప్పందాలపై సాదా బైనమా క్రమబద్ధీకరణకు రాష్ట్ర రెవెన్యూ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది 2020 అక్టోబర్ 12 నుంచి అదే ఏడాది నవంబర్ వరకు వచ్చిన దరఖాస్తులను క్రమబద్ధీకరిస్తామని తెలిపింది భూభారతి చట్టం సెక్షన్ ఆరులోని సబ్ సెక్షన్ ఒకటి కింద సాదా బైనమా పత్రాలను క్రమబద్ధీకరించినట్లు పేర్కొంది 2014 జూన్ రెండవ తేదీకి ముందు జరిగిన సాదా బైనమాలను 2016లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం క్రమబద్ధీకరించింది తర్వాత మళ్లీ 2020లో లో దరఖాస్తులకు ఆహ్వానించింది చిన్న సన్నకారు రైతులు కనీసం 12 నెలల పైన భూమిని ఆధీనంలో ఉంచుకున్న వారి దరఖాస్తులను క్రమబద్ధీకరిస్తామని తెలిపిన రెవెన్యూ యంత్రాంగం నూతనంగా ఏర్పడిన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకువచ్చింది 2025 జూన్ నెలలో భూభారతి ద్వారా అన్ని గ్రామాల్లో దరఖాస్తులను స్వీకరించింది మనోహరాబాద్ మండలంలో భూ భారతి ద్వారా వచ్చిన మొత్తం దరఖాస్తులు సాదాబైనమా ద్వారా వచ్చిన దరఖాస్తులు మండల రెవెన్యూ అధికారులు సాదా బైనమా ద్వారా వచ్చిన దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేయాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు 1971 లో సాదా బైనమా చట్టం తెచ్చినప్పటికీ గత కొన్ని సంవత్సరాలుగా అమలుకు నోచుకోలేదు 2023లో నూతన ప్రభుత్వం సాదా భయమా ప్రక్రియను కొనసాగించాలని గ్రామాల్లో కూడా సాదా బైనమా దరఖాస్తులను రెవెన్యూ అధికారులు స్వీకరించినప్పటికీ కార్యచరణ చేపట్టాల్సిన అవసరం ఉన్నది కొన్ని సంవత్సరాలుగా సాదా బైనామాలు పెండింగ్ లో ఉండటం వలన చిన్న కారు సన్న కారు రైతులు కొత్త కొత్త జీవోలు రావటం వలన సతమతమవుతున్న రైతులు పట్టించుకోని జిల్లా రెవెన్యూ యంత్రాంగం



భూ భారతి చట్టం ద్వారా జిల్లా యంత్రాంగం దరఖాస్తులు స్వీకరించినప్పటికీ సాదాబైనమా మరియు పిఓటిలు వివిధ రకాల సమస్యల గురించి దిగువ స్థాయి అధికారులను హెచ్చరించాల్సిన అవసరం ఉందంటున్న రైతులు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆర్ఓఆర్లో కొత్త నిబంధనలు ప్రభుత్వం ప్రవేశపెట్టినప్పటికీ సాదాబైనామా కాగితాలకి పరిమితమవుతున్న జీవోలు నోటీసులు సాదాబైనమా దరఖాస్తు దారులు నూతన రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పడినప్పుడల్లా భూములకు సంబంధించి పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తామని సంవత్సరాలుగా కాల వ్యాపన జరుగుతుంది తప్ప ప్రభుత్వాలు అటువంటి సహకారాలు అందజేయలేవుఅంటున్న రైతులు క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారుల పరిశీలన సంపూర్ణంగా కరువు ఏ గ్రామంలో భూములకు సంబంధించిన సమస్యలను గ్రామస్థాయి అధికారులు రైతులకు న్యాయం చేకూరేలా విధులు నిర్వహిస్తూ అధికార దుర్వినియోనికి పాల్పడకుండా ఉండాలంటున్నా గ్రామీణ రైతులు ఆర్ఓఆర్ తో ఆగమైతున్న చిన్న సన్న కారు రైతులు గత 20 సంవత్సరాల్లో సాదా బైనమా భూములను విక్రయించినవారు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. సాదా బైనామా ప్రక్రియను సజావుగా సాగేలా వేగవంతం చేయాలని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# విధుల పట్ల
# నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**- అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**
**- జడ్చర్ల పురపాలక సంఘం ప్రత్యేక అధికారిగా బాధ్యతల స్వీకరణ**




**జడ్చర్ల, మే 8 (జనంసాక్షి):** జడ్చర్ల పురపాలక సంఘం ప్రత్యేక అధికారిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ (ఐఏఎస్) శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆయన పురపాలక కార్యాలయంలోని వివిధ విభాగాల అధికారులు, కార్యాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది అందరూ కార్యాలయ సమయపాలనను ఖచ్చితంగా పాటించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల విషయంలో లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, వారు త్వరితగతిన పునాదుల గుర్తులు వేసుకునేలా క్షేత్రస్థాయి సిబ్బంది తగిన సలహాలు, సూచనలు అందించాలని ఆదేశించారు. ప్రజలకు అందించే సేవల్లో ఎటువంటి జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పురపాలక కమిషనర్ లక్ష్మారెడ్డి, పట్టణ ప్రణాళికా అధికారి, సహాయ ఇంజనీరు, ఆరోగ్య పర్యవేక్షకులు, రెవెన్యూ అధికారులు, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

# ఉచిత
# పశు గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం



**మల్దకల్ మే 8 (జనంసాక్షి):** మండలపరిధిలోని పాల్వాయి గ్రామంలో శుక్రవారంఉచిత పశు గర్భకోశవ్యాధి చికిత్స శిబిరం, మేలు జాతిదూడల ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ సుజాత ప్రారంభించారు. పాలవాయి పశు వైద్య అధికారి డా! ఉష మాట్లాడుతూ పశువుల ఎదను సకాలంలో గుర్తించి వాటికి కృత్రిమ గర్భధారణ చేయించుకోవాలని, దూడలకు సకాలంలో ముర్రుపాలు తాగించాలని నట్టల నివారణ మందులు వేయించుకోవాలని సూచించారు.వేసవిలో పశువులకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరిస్తూ పశువులకు ఎల్లప్పుడూ చల్లని త్రాగునీరు అందించాలని తగినంత గాలి నీడ ఉన్నచోటనే పశువులను కట్టేసి ఉంచాలని,ఒకవేళ పశువులు వడదెబ్బకు గురైతే వెంటనే పశువైద్య సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

ప్రత్యేక పశు వైద్య శిబిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో భాగంగా 4 పశువులకు చూడి పరీక్ష,8 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్స,25 దూడలకు,నట్టల నివారణ మందులు తాపించడం జరిగింది.200 గొర్రెలకు మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుజాత,పశు వైద్య సిబ్బంది యుగేందర్ రెడ్డి, రాము,మధు,గోపాలమిత్ర శాంతిరాజ్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పెండింగ్ బిల్లులపై సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి




**కల్వకుర్తిరూరల్,మే 8,(జనంసాక్షి):** ఎమ్మెల్యే నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల సమస్యలను పాయింట్ వైజ్‌గా మంత్రి దృష్టికి తీసుకెళ్లి,వాటిని త్వరితగతిన విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఆమనగల్ పట్టణంలో ఏసీపీ కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సహా పలు ప్రభుత్వ భవనాల నిర్మాణానికి, అలాగే నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లో నూతన ఎమ్మార్వో కార్యాలయాల నిర్మాణానికి అవసరమైన నిధులను, స్థలాలను మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్యేలు, మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.

## సౌత్ ఇండియా స్ఫూర్తి అవార్డు గ్రహీత శంకర్ గౌడ్ ను సన్మానించిన గ్రామ పెద్దలు



**శ్రీరంగాపూర్ మే 8 (జనంసాక్షి) :** తాటిపాముల గ్రామానికి చెందిన రాష్ట్ర ఉత్తమ ప్రధానోపాధ్యాయుడు అవార్డు గ్రహీత పలుస శంకర్ గౌడ్ కు ఈటీవల సౌత్ ఇండియా స్పూర్తి అవార్డు పొందిన శంకర్ గౌడ్ ను దాడీ కిష్టా రెడ్డి గ్రామస్తులు కలిసి శంకర్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కిష్టరెడ్డి మట్లాడుతు శంకర్ గౌడ్ ఉపాధ్యాయుడుగా ప్రధానోపాధ్యాయుడుగా విద్యా రంగానికి సేవలు అంధినిచి ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారు అన్నారు. సమాజానికి శంకర్ గౌడ్ చేసిన సేవలకు గుర్తుంపుగా సౌత్ ఇండియా స్పూర్తి అవార్డు మా గ్రామానికీ గర్వ కారణం అన్నారు. ఈ ప్రోగ్రాంలో కవి బైరోజు చంద్రశేఖర్, బొంబాయి రమ్మన్న, రాజా గౌడ్, ఎంకన్న, బోయశ్రీనివాస్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రసాయన ఎరువులను తగ్గించి, సేంద్రియ ఎరువులను వాడాలి



**తూప్రాన్ మే 8(జనంసాక్షి):** రసాయన ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రియ ఎరువులను వాడాలని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ మాధవి తెలిపారు. తూప్రాన్ మున్సిపల్ పరిధిలో తాతబాపనపల్లి గ్రామంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం కు చెందిన శాస్త్రవేత్తలు డాక్టర్ ఏ మాధవి, డాక్టర్ సుకృత్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొని రైతులకు విలువైన సూచనలు అందించారు. డాక్టర్ మాధవి మాట్లాడుతూ నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అత్యంత ముఖ్యమని, రసాయన ఎరువులను వినియోగించడం తగ్గించి సేంద్రియ ఎరువులను ఉపయోగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సరైన పద్ధతులు అనుసరిస్తే వ్యవసాయం లాభసాటిగా మారడంతో పాటు భవిష్యత్ తరాలకు సారవంతమైన నేలను అందించవచ్చని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సంతోష్ కుమార్, వార్డు కౌన్సిలర్ అశోక్ ,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి ఎస్ఐగా కురుమూర్తి నియామకం



**కల్వకుర్తిరూరల్, మే 8, (జనంసాక్షి) :** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి ఎస్ఐగా కురుమూర్తిని నియమిస్తూ గద్వాల జోగులాంబ ఐజి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. వెల్దండల్లో ఎస్ఐగా పని చేస్తున్న కురుమూర్తిని కల్వకుర్తికి బదిలీ చేయగా, నాగర్ కర్నూల్ జిల్లా విఆర్‌లో విధులు నిర్వహిస్తున్న గంగిరెడ్డి యుగంధర్ రెడ్డిని వెల్దండ పోలీస్ స్టేషన్కు ఎస్సైగా బదిలీ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కల్వకుర్తి ఎస్సైగా పనిచేసిన మాధవరెడ్డిని నారాయణపేట విఆర్‌కు బదిలీ చేశారు.

## జనగణలో ప్రజలందరూ వివరాలు నమోదు చేసుకోవాలి


**- తహసిల్దార్ బి.సుగుణ**



**ఖిల్లా ఘనపురం,8, మే,(జనంసాక్షి) :** ఖిల్లా ఘనపురం జనాభా లెక్కల వివరాలను జనగణలో వివరాలను నమోదు చేసుకోవాలని మండల ప్రజలందరూ భారత జనగణన 2027 జనాభా లెక్కల కోసం ప్రజలందరూ తమ వంతుగా పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనాభా లెక్కల కోసం ఫీల్డ్ అధికారులకు సహాయ సహకారాలు అందించాలని అలాగే ఆన్లైన్‌లో కుటుంబ సభ్యుల వివరాలను సొంతంగా ఎవరికి వారు పొందు పరచుకోవచ్చని ఈ సందర్భంగా ఆమె అన్నారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో జనగణన సెన్సెన్ 2027 పోస్టర్ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలి

**- కడవేర్గు గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి రమేష్ గుప్త**




**చేర్యాల మే 08, (జనంసాక్షి) :** చేర్యాల మండలం కడవేర్గు గ్రామంలో బడిఈడు పిల్లలను గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి కృషి చేయాలని కడవేర్గు గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి రమేష్ గుప్తా పిలుపునిచ్చారు. శుక్రవారం గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో సర్పంచ్ పాల్గొని విద్యార్థుల తల్లిదండ్రులు స్వయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ గుప్తా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగానికి అభివృద్ధికై ప్రణాళిక బద్ధమైన కృషి చేస్తున్నదని, అదే సందర్భంలో గ్రామస్థాయిలో గ్రామ పాలక మండలి పాఠశాలల అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు చేస్తున్నదని, ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని, అదే క్రమంలో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీ.బుచ్చయ్య ఉపాధ్యాయులు బి.అజయ్ కుమార్, వి.వేణుగోపాల్, కొడిపల్లి ప్రశాంత్ కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పలు వివాహాలకు హాజరైన మాజీ మంత్రి







**వనపర్తి రూరల్, మే 08, (జనంసాక్షి) :** వనపర్తి పట్టణంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ జరిగిన వనపర్తి మండలం చిట్యాల గ్రామానికి చెందిన గొల్ల రాములు కుమార్తె వర్ణిక - యాదగిరిల వివాహానికి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో నూతన దాంపత్య జీవితాన్ని గడపాలని ఆశీస్సులు అంద జేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**పెబ్బేరు :** పెబ్బేర్ పట్టణంలో జరిగిన వినయ్ కుమార్ - పావనిల వివాహనికి హాజరై నూతన వధువరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో నూతన దాంపత్య జీవితాన్ని గడపాలని ఆశీస్సులు అందజేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**శ్రీరంగాపూర్ :** శ్రీరంగాపూర్ మండలం వెంకట్టాపూర్ గ్రామానికి చెందిన సింగన మోని ఆంజనేయులు కుమారుడు వెంకటేష్ - చైత్రల వివాహానికి మాజీ మంత్రి సింగి రెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి నిండు నూరేళ్ళు సుఖ, సంతోషాలతో నూతన దాంపత్య జీవితాన్ని గడపాలని ఆశీస్సులు అందజేశారు.

**కొత్తకోట :** కొత్తకోట బి పి ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన విష్ణు సాగర్ మరియు నికితల వివాహనికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై నూతన వధువరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి, నిండు నూరేళ్ళ సుఖ సంతోషాలతో నూతన దాంపత్య జీవితాన్ని గడపాలని ఆశీస్సులు అందజేశారు. మాజీ మంత్రి వెంట జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మై విలేజ్ మోడల్ విలేజ్ 13వ వార్షికోత్సవ దినోత్సవం



**వెల్దండ మే 08 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని వందేమాతరం ఫౌండేషన్ మై విలేజ్ మోడల్ విలేజ్ మరియు శృతిలయ కల్చరల్ అకాడమీ వారి సంయుక్త ఆధ్వర్యంలో కేజీబీవీ చారగొండలోని శ్రీ కీర్తిశేషులు చింతల బాలరాజు గౌడ్ గారు స్థాపించినటువంటి మై విలేజ్ మోడల్ విలేజ్ ఫౌండేషన్ 13 సంవత్సరాల కావడంతో విద్యార్థులు, వేసవి శిక్షణ వేసవి నిర్వహణ సిబ్బంది కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకోవడం జరిగినది. గత పది సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థుల కోసం వారు చేసిన సేవలు ఎనలేనివని వారు ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని విద్యార్థులకు అనేక సేవలు అందించడం హర్షనీయమని మరియు వారి కుమారులు శ్రీ చింతల నితిన్ గౌడ్ గారు ఈ యొక్క ఫౌండేషన్ చేస్తున్నటువంటి కార్యక్రమాలను యధావిధిగా కొనసాగించడం సంతోషకరమని విద్యార్థులకు వారు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బ్రాంచి ఇంచార్జ్ మల్లేష్, రవళి కోఆర్డినేటర్స్ పావని శ్రీకళ ప్రేమలత విద్యార్థులు స్కూల్ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## మూసాపేటలో పశు వైద్య శిబిరం





**పెద్ద శంకరంపేట మార్చి 08 (జనంసాక్షి) :** పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మూసాపేట గ్రామంలో శుక్రవారం పశు వైద్య శిబిరాన్ని పేట డాక్టర్ నాగార్జున పాటిల్ ఆధ్వర్యంలో శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల గర్భకోశ వ్యాధులు, సంతాన ఉత్పత్తి, వేసవిలో పశువుల సంరక్షణ, పశువులకు సంబంధించిన అంశాల పట్ల రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మౌనిక, లైవ్ స్టాక్ అసిస్టెంట్ ధర్మ, వెటర్నరీ అసిస్టెంట్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మే 15న ఉపాధి కూలీల దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



**అమరచింత మే 8 (జనంసాక్షి):** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు యస్. అజయ్. అమరచింత మండలంలోని చంద్రప్ప తాండ కూలీలతో శుక్రవారంనాడు ఆయన మాట్లాడుతూ. ఉపాధి పథకంలో పనిచేస్తున్న కూలీలకు గత రెండు నెలలుగా కూలీపని చేసి నడబ్బులు రాకపోవడంతో కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రతిరోజు ఉపాధి పని ప్రదేశంలో రెండు పూటల ఫోటో క్యాప్చర్ తీసే విధానంను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అడవులలో పనులు జరగడం వల్ల నెట్వర్క్ రాకపోవడంతో కూలీలు ఎంతో దూరం నుంచి వచ్చిన ఫోటోకాప్చర్ రాకపోవడంతో వెనుతిరిగి ఆరోజు పూర్తిగా పని కోల్పోవాల్సిన దుస్థితి ఏర్పడిందని. నెట్వర్కు రానిప్రదేశంలో ఆఫ్లైన్ అటెండెన్స్ కు అవకాశం ఇవ్వాలనికోరారు. పని ప్రదేశంలో మంచినీటి వసతి ప్రతిరోజు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ. తట్ట బుట్ట ఫస్ట్ ఎయిడ్ బాక్స్ పారలు. టెంట్లు సరపరచేయాలనీ కోరారు. కొలతల పద్ధతిని రద్దుచేసి రోజు కూలి600 ఇవ్వాలని ఏడాదికి 200 ఉపాధి పని దినాలను కల్పించాలని మహాత్మా గాంధీ జాతీయ పథకం స్థానంలో కొత్తగా తెచ్చిన స్కీంను రద్దుచేసి పాత పద్ధతిలోనే కేంద్రం 90%,రాష్ట్రం 10% నిధులను భరించాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా భూమి లేని. నిరుపేదలకు ఏడాదికి ఇచ్చే 12000.కు నిధులు ఇవ్వాలని కోరారు. పని ప్రదేశంలో టెంట్లు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలనీ కోరారు. ఈ డిమాండ్ల సాధనకై 15న జరుగు ఉపాధి కూలీల దేశ వ్యాప్తంగా జరుగు సమ్మెలోకూలీలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీనివాసులు, భాగ్యమ్మ, బాలు నాయక్, రవినాయక్, కమలమ్మ, జయమ్మ, బొస్సింగ్ నాయక్ పాల్గొన్నారు.

## మానవతా సేవా నిరతి గల్ల స్వచ్ఛంద సంస్థ రెడ్‌క్రాస్

**- రక్తదాతలుకు ఘనంగా సన్మానించారు**

**- వనపర్తి జిల్లా సాహితీ కళా వేదిక అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్**




**వనపర్తి బ్యూరో మే 8 (జనంసాక్షి) :** మే 8న ప్రపంచం రెడ్‌క్రాస్ దినోత్సవం సందర్భంగా వనపర్తి రెడ్‌క్రాస్ కార్యాలయంలో ఘనంగా నిర్వాహించారు. ఈ సందర్భంగా సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ మాట్లాడారు. రెడ్‌క్రాస్ ప్రపంచ వ్యాప్తంగా అత్యంత గుర్తింపు పొందిన, స్వచ్ఛంద మానవతావాద సంస్థ అన్నారు. యుద్ధాలు, ప్రకృతి వైపరీత్యాలు, అంటు వ్యాధులు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాపాయంలో ఉన్నవారిని రక్షించడం, వారికి సహాయం చేయడం ఈ సంస్థ ప్రధాన ఉద్దేశం.ఈ సంస్థను 1863లో హెన్రీ దునాంట్ స్థాపించారు. 1901లో హెన్రీ దునాంట్ నోబెల్ శాంతి బహుమతిని అందుకున్నారు. ప్రతి సంవత్సరం మే 8న ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవాన్ని జరుపుకుంటాము అన్నారు. రెడ్‌క్రాస్ ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద రక్త నిల్వ కేంద్రాలను రెడ్‌క్రాస్ నిర్వహిస్తోంది. వరదలు, భూకంపాలు, తుఫానులు సంభవించినప్పుడు బాధితులకు ఆహారం, ఆశ్రయం, వైద్యసహాయం అందిస్తుంది. అత్యవసర వైద్య శిబిరాలు, ప్రథమ చికిత్స శిక్షణ, అంబులెన్స్ సేవలను నిర్వహిస్తుంది. దేశవ్యాప్తంగా ప్రకృతి వైపరీత్యాల సమయంలో మరియు రక్తదాన శిబిరాలు "మానవత్వమే మహోన్నత సేవ" నినాదం రెడ్‌క్రాస్ పని చేస్తుంది. కుల, మత, వర్ణ, వర్గ భేదాలు లేకుండా సేవలు అందించే ఈ సంస్థ, సమాజంలో శాంతి మరియు సోదరభావాన్ని పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తోంది. రెడ్‌క్రాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో గంధం నాగరాజు, డా. బండారు శ్రీనివాస్, శ్రీమురళి, వసీం అక్రమ్, గోవిందు, శ్రీమతి లక్ష్మి స్టాఫ్ నర్స్, సంతోష్ కుమార్ తిరుపతయ్య పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి**



**నంగునూరు మే 8 (జనంసాక్షి) :** పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదేవిధంగా పశు సంపదను కాపాడుకోవాల్సిన భాధ్యత అందరి మీద ఉందని మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి తెలిపారు.శుక్రవారం తిమ్మాయిపల్లి గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక, 99 రోజులకార్యాచరణ ప్రణాళికలో పశుసంవర్ధక చికిత్స మరియు అవగాహన శిబిరానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ రోజు వెటర్నరీ సిబ్బంది అలాగే 78 పశువులకుగర్భకోశ చికిత్సలు 29 దూడలకు నట్టలమందులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చేర్యాల రాజు,ఉపసర్పంచ్ కలకుంట్ల యాదగిరి,మోత్కూర్ లక్ష్మణ్,పిల్లి నర్సిములు,రవీందర్ రెడ్డి,వార్డు,మెంబర్లు మండల పశు వైద్యులు డా ప్రశాంత్ రెడ్డి, డా,, పావని,అలాగే సిబ్బంది యాదగిరి జెవివో, అనిల్ , తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

# పాలమూరు లో ఘనంగా రెడ్ క్రాస్ దినోత్సవ వేడుకలు

**- జీన్ హెన్రీ డ్యూనాంట్ సేవలు ఆదర్శనీయం**



**మహబూబ్‌నగర్ అర్బన్ మే 08(జనంసాక్షి):** జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ పాలక కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ రెడ్ క్రాస్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహబూబ్ నగర్ లోని తెలంగాణ చౌరస్తా వద్ద ఉన్న రెడ్ క్రాస్ భవన్ లో శుక్రవారం నిర్వహించిన అంతర్జాతీయ రెడ్ క్రాస్ దినోత్సవం మరియు ప్రపంచ తలసేమియా దినోత్సవ వేడుకల్లో రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ డాక్టర్ అంబటి నటరాజ్, వైస్ చైర్మన్ డాక్టర్ శామ్యూల్, రాష్ట్ర మేనేజీంగ్ కమిటీ సభ్యులు జి. రమణయ్య, జిల్లా సభ్యులు తిరుపతి రెడ్డి, బాబుల్ రెడ్డి, జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్తలు లయన్ అశ్విని చంద్రశేఖర్, కె. అశోక్ కుమార్ లు పాల్గొన్నారు. రెడ్ క్రాస్ వ్యవ స్థాపకులు, మొదటి నోబెల్ శాంతి బహుమతి గ్రహీత జీన్ హెన్రీ డ్యూనాంట్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్ రెడ్ క్రాస్ పతాకాన్ని ఆవిష్కరించారు. తలసేమియా బాధితులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ పాలక కమిటీ సభ్యులు మాట్లాడుతూ మానవత్వం లో ఐక్యత అనే అంశం తో ఈ ఏడాది రెడ్ క్రాస్ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ దినోత్సవ విశిష్టతను వివరించారు. రెడ్ క్రాస్ వ్యవ స్థాపకులు జీన్ హెన్రి డ్యూనాంట్ చేసిన సేవలు మరువ లేనివాని అన్నారు. రెడ్ క్రాస్ ఉద్యమానికి పునాది వేశారని కొనియాడారు. మానవత సేవలను అంతర్జాతీయ చట్టాలలో భాగం చేయడం లో కీలక పాత్ర పోషించిరని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా సేవా సంస్థ లకు ఆదర్శ ప్రాయులుగా నిలిచారన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, యుద్ధాలు, వివిధ సమస్యల నుంచి ప్రజలను రక్షిస్తూ శాంతిని పెంపొందించడమే లక్ష్యంగా రెడ్ క్రాస్ కృషి చేస్తుందని అన్నారు. మహబూబ్ నగర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఏనుగొండలో నిర్వహిస్తున్న సన్నిధి ఆశ్రమ విద్యార్థులకు ఉచితంగా కటింగ్ (క్షవరం) చేస్తున్న గుండు మాల్ బాల కృష్ణ ను సన్మానించి ప్రశంసా పత్రం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ శామ్యూల్, రాష్ట్ర యంసి మెంబర్ రమణయ్య, జిల్లా సభ్యులు తిరుపతి రెడ్డి, బాబుల్ రెడ్డి, జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్తలు లయన్ అశ్విని చంద్రశేఖర్, కె. అశోక్ కుమార్, బిసి సమాజ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ సాగర్, రెడ్ క్రాస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకర్,రెడ్ క్రాస్ సిబ్బంది వసుంధర, లత, కృష్ణ వేణి, అంజయ్య, వెంకటేష్, రాజు,అశోక్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లోకి సంక్షేమ పథకాలు : డిఎఫ్‌ఓ రహమాన్



**నారాయణపేట మే 8(జనంసాక్షి):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేర్చడం జరిగిందని డీఎఫ్ఓ రహ్మాన్ తెలిపారు. శుక్రవారం నారాయణ పేట సింగారం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి రిటైర్ట్ డి డి ఎఫ్ జిల్లా అధ్యక్షులు జిల్లా ఉద్యానవనాధికారి జిల్లా వ్యవసాయ అధికారి ఇతర ప్రజాప్రతినిధులు ఎఫ్పీఎస్ సభ్యులు అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేసే పథకాలను ప్రజలకు వివరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ డి వేణుగోపాల్ జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ సాయిబాబా వ్యవసాయాధికారి జాన్ సుధాకర్ డి ఎఫ్ సి ఎస్ చైర్మన్ కాంత కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే మాణిక్యరావు



**కోహిర్ మే 8 (జనంసాక్షి) :** సంగారెడ్డి జిల్లా కోహిర్ మండల పరిధిలోని సజ్జాపూర్లో శుక్రవారము మెథడిస్టు చర్చిలో జరిగిన వివాహ వేడుకలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్యరావు, స్థానిక బీఆర్ఎస్ పార్టీ సీనియర్ గోవర్ధన్ రెడ్డి, నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు శివకుమార్, రామకృష్ణారెడ్డి, జగనాథ్ రెడ్డి, విష్ణు రెడ్డి, గొల్ల నర్సింలు, వెంకటరెడ్డి, ఖాదర్, జైపాల్, రాజు, సంజీవులు పాల్గొన్నారు.

## వేసవిలో సంరక్షణ పై సూచనలు



**పాపన్నపేట, మే 8 (జనంసాక్షి) :** వేసవి దృష్ట్యా ఎక్కువ ఎండ సమయంలో పశువులను మేతకు, రవాణాకు తీసుకు వెళ్లవద్దని, వాటి సంరక్షణ కై పోషకులకు పాపన్నపేట పశువైద్యాధికారులు డా.సౌమ్య, డా. ప్రవీణ్ తగు సూచనలు వివరించారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99లో భాగంగా రైతు వారోత్సవాలను శుక్రవారం నాగ్సన్ పల్లి గ్రామంలో నిర్వహించారు. పశువైద్య శిబిరంలో 94 గేదెలు,48 ఆవులకు గర్భధారణ పరీక్షలు,37 దూడలకు నట్టల నివారణ మందులు,చికిత్సలు చేశారు. వేసవిలో పశువులకు చల్లని త్రాగునీరు,నీడ,గాలి ప్రసరణ ఉండేలా చూడలన్నారు. గ్రామ సర్పంచ్ దండం సుశీల దుర్గయ్య,ఉపసర్పంచ్ సిరాజ్,జె.వి.వో సతీష్ కుమార్,సిబ్బంది ఉన్నారు.

## ఐకెపి కేంద్రాన్ని సందర్శించిన తాసిల్దార్

**పెద్ద శంకరంపేట మే 08 (జనంసాక్షి) :** పెద్ద శంకరంపేట మండల పరిధిలోని వీరోజిపల్లి గ్రామంలో ఐకెపి కేంద్రాన్ని పేట తాసిల్దార్ ప్రభుదాస్ శుక్రవారం నాడు సందర్శించారు. ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, రైతులందరూ తార్పాలిన్లతో కప్పుకోవాలని ఆయన సూచించారు. ప్రస్తుతం కేంద్రంలో 1800 బస్తాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఐకెపి సెంటర్లతో మాట్లాడి వెంటనే ట్రక్కును పంపాలని, ఆ బస్తాలను టార్పాలిన్లతో కప్పాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. అనంతరం సప్తగిరి రైస్ మిల్లును సందర్శించి మిల్లు ఆవరణలో వేచి ఉన్న వాహనాలను వెంటనే ఖాళీ చేయాలని వారికి సూచించారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి వీరప్ప



**కేటీదొడ్డి మే 08 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని పలు ఎరువులు మరియు విత్తనాల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి వీరప్ప గారు శుక్రవారం తనిఖీ చేశారు. మండల వ్యవసాయ అధికారి రాజవర్ధన్ రెడ్డితో కలిసి ఆయన దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్లను, నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డీలర్లు విధిగా నిబంధనలు పాటించాలని, స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను మాత్రమే విక్రయించాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైతులు సాగు ఖర్చులు తగ్గించుకోవడానికి నానో ఎరువుల వైపు మొగ్గు చూపాలని సూచించారు. నానో ఎరువుల వల్ల ఎరువుల వినియోగ సామర్థ్యం పెరుగుతుందని, తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించవచ్చని వివరించారు. అధికారులు సిఫారసు చేసిన మోతాదులోనే వీటిని వాడాలని ఆయన రైతులకు అవగాహన కల్పించారు. ఈ తనిఖీల్లో వ్యవసాయ శాఖ అధికారులు, డీలర్లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే



**మల్దకల్ మే 8 (జనంసాక్షి) :** మండలం పరిధిలో నేతివానిపల్లి తాండలో శుక్రవారం ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. నేతివానిపల్లి తాండ గ్రామంలో శారద హనుమంతు నాయక్ నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్,మాజీ సర్పంచ్ వీరేష్ నాయక్, నాయకులు మైలగడ్డ చంద్రశేఖర్, నాయకులు పాల్గొన్నారు.

## సమగ్ర పశు సమర్ధక చికిత్స - అవగాహన



**శ్రీరంగాపూర్ మే 8 (జనంసాక్షి) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సమగ్ర పశుసంవర్ధక చికిత్స మరియు అవగాహన శిభిరం ప్రాథమిక పశు వైద్య కేంద్రం శ్రీరంగాపురంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎం మద్దిలేటి యాదవ్ మరియు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ రెడ్డి చర్ల శ్రీహరి రాజు మరియు పశు వైద్య సిబ్బంది జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ బి లలిత,మరియు గోపాలమిత్ర గోవిందు, (ఒకేషనల్ డైరీ) సురేష్, మరియు ఆఫీస్ సబార్డినేట్ శాంతమ్మ,,రంగస్వామి, మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**ఖిల్లా ఘనపురం,8, మే, (జనంసాక్షి):** ఖిల్లా ఘనపురం మండలం పరిధిలోని సల్కేలాపురం గ్రామానికి చెందిన గొల్ల చెన్నయ్య కుమారుడు శ్రీకాంత్ యాదవ్ వివాహానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. హిందూ సంప్రదాయంలో వివాహ మహోత్సవానికి ప్రత్యేక గుర్తింపు ఉందని పెద్దల సమక్షంలో జరిగే వివాహ వేడుకలు కలకాలం అన్యోన్యంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సాయిచరణ్ రెడ్డి, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

### - కొనుగోలు కేంద్రం ప్రారంభించిన సర్పంచ్ శేఖర్ యాదవ్



**ఉర్కొండ ఏప్రిల్ 08, (జనంసాక్షి) ;** రైతులు పండించిన పంటను దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించాలని జకినాలపల్లి సర్పంచ్ శేఖర్ యాదవ్ తెలిపారు. శుక్రవారం రోజు మండలంలోని జకినాలపల్లి గ్రామంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (ఐకేపీ) ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం జంగయ్య సీసీలు పోశయ్య రామస్వామి గ్రామ సమాఖ్య సంఘం అధ్యక్షురాలు మమత, గ్రామ వార్డు సభ్యులు, వివోఏ చిట్టెమ్మ,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు



**కోహెడ 08 మే (జనంసాక్షి):** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్న జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ జన్మదిన వేడుకల్లో పార్టీ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య , పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. అలాగే మనకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మన నియోజకవర్గశీ నుండి ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రి అవ్వడం చాలా గొప్ప విషయం అని అలాగే మన నియోజకవర్గమును చాలా అద్భుతంగా అభివృద్ధి దిశలో ముందుకు తీసుకువెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కోహెడ మండల మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్ అలాగే డైరెక్టర్లు, ఆత్మ కమిటీ సభ్యులు,స్థానిక సర్పంచ్ సుజాత, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఉప సర్పంచులు, వార్డ్ సభ్యులు , యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అధిక రసాయన ఎరువులతో భూసారానికి దెబ్బ : శాస్త్రవేత్త ఏం.ఆర్.భానుశ్రీ



**కృష్ణ, మే 8 (జనంసాక్షి):** రైతులు అధికంగా రసాయన ఎరువులు ఉపయోగించడం వల్ల భూసారానికి దెబ్బ అని, దీని ప్రభావం దిగుబడిపై పడుతుందని పాలెం ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్. ఏం ఆర్ భానుశ్రీ అన్నారు. రైతులు సేంద్రియ పద్ధతులు అవాలంభించడం ద్వారా నేల నాణ్యతను మెరుగు పరుచుకోవచ్చని ఆమె తెలిపారు. కృష్ణలో జరిగిన రైతు ముంగిట శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భానుశ్రీ, బోధన సహచరులు డాక్టర్.అనిల్ మాట్లాడుతు రైతులు తక్కువ నీటిని అరుతడి బిందు సేద్యం, స్ప్రింక్లర్ల ద్వారా ఉపయోగించుకోవాలని తెలిపారు. మండల వ్యవసాయం అధికారి సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు ఫర్టిలైజర్లను కొనుగోలు చేయకుండా, ధ్రువీకరించిన విత్తనాలు, రసాయనలు, వాడాలని, యూరియా బుకింగ్ యాప్ ప్రక్రియను తెలిపారు, అలాగే ఎరువులను సిఫారసు మేరకు వాడాలని, లోతైనా దుక్కులు చేయాలనీ వివరించారు. వ్యవసాయం విస్తరణ అధికారి అభిలాష్ మాట్లాడుతూ పంటమార్పిడి చేయడం వలన కలిగే లాభలను తెలిపారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాజప్ప రైతులు వరి,పత్తి కాకుండా ఇతర పంటలు, అయిల్‌పామ్‌పై మొగ్గు చూపాలని తెలిపారు. గ్రామ సర్పంచ్ నాగేంద్ర మాట్లాడుతు వ్యవసాయం అధికారులు చెప్పిన పద్ధతులును అనుసరించి అధిక దిగుబడి పొందాలని రైతులకు సూచించారు. సభలో భాగంగా ఆదర్శ రైతు తాటినేని సతీష్ ఆయిల్ పామ్ సాగు లాభాలు ఆయన కొనసాగించిన పద్ధతులు రైతులు అనుసరించాలని అంతర పంటలు దాని లాభాల గురించి రైతులకు సూచించారు. ఈ సభలో వ్యవసాయం విస్తరణ అధికారులు కృష్ణ, గుడెబాల్లూరు, కృష్ణ మండల వ్యవసాయం అధికారి, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ త్రాగునీరు కల్పించాలి



**వెల్దండ మే 08 (జనంసాక్షి) :** వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో జరుగుచున్న చెన్నారెడ్డి చెరువులో పూడికతీత పనులను శుక్రవారం ఎంపీడీవో ఈసం కృష్ణయ్య పరిశీలించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కూలీలు ప్రతి రోజు కొలతల ప్రకారం పనిచేస్తే, రోజువారి కూలీ రూ. 307/- వస్తుందని, ఎండలు ఎక్కువగా ఉన్నందున ఉ. 6.30 గంటల వరకు పనికి రావాలని, అందరు తగు జాగ్రత్తలు తీసుకొని పనిచేయాలని కూలీలకు సూచనలు చేయడం జరిగింది. అలాగే పని ప్రదేశంలో కూలీలు సేద తీరేందుకు నీడ కొరకు షేడ్ ఏర్పాటు చేయాలని, త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సరిపడినంత అందుబాటులో ఉంచాలని పంచాయతీ కార్యదర్శికి తెలియజేయడం జరిగింది. పనికి హాజరైన కూలీలందరి హాజరు ఖచ్చితంగా తీసుకోవాలని మేట్ కు తెలియజేయడం జరిగింది. కూలీల హాజరు మస్టర్స్, జాబ్ కార్డులు పరిశీలించడం జరిగింది. అనంతరం నర్సరీని సందర్శించి నేటికీ మొలకెత్తని విత్తనాల బ్యాగుల్లో క్రొత్త విత్తనాలు నాటించుటకు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్శనలో ఎంపీఓ లక్ష్మణ్, ఏపీ ఓ ఈశ్వర్ జీ , పంచాయతీ కార్యదర్శి మాధవి, అలివేలు, ఫీల్డ్ అసిస్టెంట్, మేట్స్ పాల్గొనడం జరిగింది.

## పౌష్టికాహారంతో గర్భిణీ, బాలింతలకు ఎంతో మేలు

### - మున్సిపల్ కౌన్సిలర్ షరీఫా బేగం ఖాజా



**చేర్యాల మే 08 (జనంసాక్షి) :** గర్భిణీ, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారంతో ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని చేర్యాల 12వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ షరీఫా బేగం- ఖాజా అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక వార్డు అంగన్వాడి కేంద్రంలో మే నెల మాసాన్ని పురస్కరించుకొని గర్భిణి, బాలింతలకు పాలు, గుడ్లు, పప్పు, బాలమృతం తదితర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పిల్లల ఎదుగుదలకు పోషక ఆహారాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. వేసవికాలంలో ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని చల్లటి వాతావరణంలో ఉండే విధంగా పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు ఉన్నారు.

# పశువుల అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలి

**కృష్ణ బోర్డర్ చెక్‌పోస్ట్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన సీఐ : రామ్ లాల్**



**కృష్ణ, మే 8 (జనంసాక్షి):** ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలి, నెంబర్లను రిజిస్టర్ లో నమోదు చేయాలనీవరి ధాన్యం, గోవుల అక్రమ రవాణా పట్ల అప్రమత్తంగా ఉండాలని మక్తల్ సిఐ రామ్‌లాల్ పోలీసు లకు సూచించారు. శుక్రవారం కృష్ణ బార్డర్ చెక్‌పోస్ట్‌ను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానంగా బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు బోర్డర్ చెక్పోస్టను ఏర్పాటు చేయడం జరిగిందని మక్తల్ తెలిపారు. చెక్‌పోస్ట్ వద్ద ప్రతి వాహ నాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, వాహనాల పూర్తి వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయా లని ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అవసర మైతే వీడియో రికార్డింగ్‌తో తనిఖీలు కొన సాగించాలని సూచించారు. అదేవిధంగా సరిహద్దు మార్గాలన్నింటిపై నిరంతర నిఘా ఉంచి, గ్రామీణ మార్గాలు సహా అన్ని ప్రవేశ దారుల్లో తనిఖీలు కట్టుదిట్టం చేయాలని తెలిపారు. అలాగే అక్రమంగా వరిధాన్యం రాకుండా, పశువుల అక్రమ రవాణా జరగ కుండా ప్రతి వాహనాన్ని నిశితంగా పరిశీలిం చాలని ఆదేశించారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున్న తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు అక్రమ రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని తెలిపారు. సీఐతో పాటు కృష్ణ ఎస్సై నవీద్ ఉన్నారు.

# వైభవంగా శ్రీ వీరనాగమ్మ పండుగ సంబరాలు

**- పాల్గొన్న మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్**





**ఉర్కొండ ఏప్రిల్ 08, (జనంసాక్షి) ;** పండుగలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలు అని దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ మంత్రులు డాక్టర్ చర్ల కోల లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలోని రాచాలపల్లి గ్రామంలో శు క్రవారం రోజు శ్రీ వీర నాగమ్మ పండుగ వైభ వంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మాజీ మంత్రులు డాక్టర్ లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా గ్రామస్తులు స్థానిక ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మహేశ్‌తో పాటు బిఆర్ఎస్ మండల అధ్య క్షులు వీరారెడ్డి, రాష్ట్ర, జిల్లా మండల నాయ కులు, సర్పంచులు, తాజా మాజీ ప్రజా ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**బెజ్జంకి,మే8,(జనంసాక్షి):** మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ,రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు అభిమానులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ ఉద్యమంలో పార్లమెంట్ సభ్యుడిగా ప్రభుత్వంలో భాగస్వామిగా ఉంటూనే తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం పోరాటం చేసిన నాయకుడు పొన్నం ప్రభాకర్ అని కొనియాడారు.

ఉద్యమ సమయంలో పెప్పర్ స్ప్రే దాడులను ఎదుర్కొన్నప్పటికీ ఎక్కడా వెనుకడుగు వేయని ధైర్యవంతుడిగా గుర్తింపు పొందారని తెలిపారు.ఆయన పోరాట పటిమను చూసి జాతీయ నాయకులు తెలంగాణ టైగర్ గా అభివర్ణించారని పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం బీసీ కులగణనను విజయవంతంగా పూర్తి చేసి దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత పొన్నం ప్రభాకర్‌కే దక్కిందన్నారు.అలాగే రాష్ట్ర రవాణా శాఖను పూర్తిస్థాయిలో డిజిటలైజ్ చేసి కేంద్ర ప్రభుత్వ ప్రశంసలు అందుకున్న విజన్ కలిగిన నాయకుడని కొనియాడారు.

నిరుపేదలకు అండగా నిలుస్తూ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు.పర్యావరణ పరిరక్షణ, దైవభక్తి, విద్య,వైద్య రంగాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ఆదర్శ నాయకుడు పొన్నం ప్రభాకర్ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐలేని శ్రీనివాస్ రెడ్డి,తిప్పారపు మల్లేశం,మైల ప్రభాకర్,మానాల రవి,దోనే వెంకటేశ్వర్ రావు,ఉపేందర్,బోనగిరి చంద్రం,బాబు తదితర అభిమానులు పాల్గొన్నారు.

## పరుగు పందెంలో
# రాష్ట్రస్థాయికి ఎంపికైన గ్రామీణ క్రీడాకారిణి



**తెలకపల్లి, మే 09, (జనంసాక్షి):** ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో మండల పరిధి లోని ఆలేరు గ్రామానికి చెందిన విద్యార్థిని కొప్పునూరి భారతి అండర్ 20 సంవత్సరాల బాలిక విభాగంలో 400 మీటర్ల పరుగు పందెంలో అత్యంత ప్రతిభ కన బరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు గ్రామ సర్పంచ్ తగిలి ఆనంద్ శు క్రవారం తెలిపారు. ఈనెల (మే) 10న హనుమకొండలో జరిగే రాష్ట్రస్థాయి అథెటిక్స్ పోటీల్లో ఈమె పాల్గొన నున్నట్లు వారు తెలిపారు. భారతి ఎంపిక పట్ల గ్రామ సర్పంచి తగిలి ఆనంద్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ అమృతమ్మ మరియు గ్రామ పెద్దలు భారతిని అభినందించారు.

## సిద్ధిపేట
# సిసిఎస్ కానిస్టేబుల్ ప్రవీణ్ సస్పెన్షన్




**సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి) :** సిద్దిపేట జిల్లాలోని సిసిఎస్‌లో పని చేస్తూ హత్య మరియు దొంగతనం కేసులో అరెస్ట్ అయిన ప్రవీణ్ కానిస్టేబుల్‌ని సస్పెండ్ చేస్తూ సిద్దిపేట పోలీస్ కమీషనర్ రష్మీ పెరుమాళ్ ఉత్తర్వులు జారిచేయడం జరిగింది.పోలీస్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తూ నేరాలల్లో గాని, చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యక్రమా లల్లో ఎవరు పాల్గొన్న వారిపై చట్టప్రకారం మరియు శాఖ పరమైన కఠినచర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

# పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ గృహలక్ష్మి అమలు

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి**



**న్యాల్‌కల్, మే 08, (జనంసాక్షి) :** పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉందని, అందులో భాగంగానే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం చేయూతను అందిస్తోందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి లు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని గుంజేట్టి గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించారు. న్యాల్ కల్ సహకార సంఘం చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామి, జహీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, మాజీ జెడ్పిటీసీ చంద్రప్ప, రామతీర్థం సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులతో కలిసి ప్రారంభించారు. గ్రామానికి 25 ఇండ్లు మంజూరు అవ్వగా.. ఈ పాటికే 17 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని స్థానిక కాంగ్రెస్ నాయకుడు చంద్రప్ప తెలిపారు. ఇండ్ల నిర్మాణాలు చేపట్టి పూర్తిస్థాయిలో బిల్లులు అందని లబ్ధిదారులకు త్వరలోనే బకాయిలు చెల్లించేలా స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టి సారించాలని శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డిలు కోరారు. కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు ఉచిత గర్భ కోశ

**- వ్యాధుల ఆరోగ్య చికిత్స శిబిరం విజయవంతం**
**- పశువైద్యాధికారి డాక్టర్ ప్రియాంక**



**మే 8 (జనంసాక్షి) :** లింగాల మండల పరిధిలోని మాడాపూర్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలో భాగంగా శు క్రవారం పశువైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధులు మరియు ఆరోగ్య చికిత్స శిబి రం విజయవంతమైనట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ ప్రియాంక అన్నారు. ఈ సందర్భంగా రైతులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స మరియు కాల్షియం, మినరల్స్ వంటి ఖనిజాల తయారీని పశువుల ఎముకల బలం, దంత సంరక్షణ, కండరాల పనితీరు, వేసవిలో పశు వులకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మొదలైన విషయాలను రైతులకు అవగాహన కల్పించి వాటికి సంబంధించిన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ ప్రియాంకతో పాటు, ఎం ఏ ఓ, ఉప సర్పంచ్, గోపాలమిత్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# పదవి బాధ్యతలు చేపట్టిన కిష్టాపూర్ పిఏసిఎస్ పాలకవర్గం

**- చైర్మన్ నాగుల గారి మల్లేశం గౌడ్, వైస్ చైర్మన్ చాకలి ప్రభాకర్**



**కొల్చారం, మే 8,(జనంసాక్షి):** కోర్టు ఉత్తర్వులతో కిష్టాపూర్ పిఏసిఎస్ మళ్లీ కొలువు దీరింది. చైర్మన్ గా నాగుల గారి మల్లేశం గౌడ్, వైస్ చైర్మన్‌గా చాకలి ప్రభాకర్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భం గా మిత్ర బృందం సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈఓ నవీన్ డైరెక్టర్లు నారాయణ, షేర్ పల్లి షేకులు , చాతరి ప్రమీల, సార డాటా గౌడ్, వెంబడి శేఖర్, అత్యం శ్రీనివాస్, చిట్యాల చిన్న పోశయ్య, అందుల పల్లి శ్రీరాములు అటెండర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు నట్టల నివారణ మందుల పంపిణీ



**టేక్మాల్, మే 8 (జనంసాక్షి) :** ప్రజాపాలన ప్రగతి ప్రణాలిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక లో బాగంగా శు క్రవారం ప్రాథమిక పశు వైద్యశాల లో పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రైతులకు అవగాహాన పశు గ్రాస విత్తనాలు సబ్సిడీ పై అందచేయడం జరిగిందీ. డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ వేసవి లో రైతులు పశుసంరక్షణపై ప్రత్యేక దృష్టి ఉంచాలి అని రైతులకు తెలియజేషారు, వాటికి చల్లటి నీరు, ఎండ సమయాంలో మేతకు తీసుకు వెళ్ళకూడదనే విషయము రైతులకు తెలిపారు.దూడలకి, ముర్రు పాలు తాగించడం, డివార్మింగ్ చేయడం, వాటి పోషణ, పరిశుభ్రత పాటించాలని డాక్టర్ సౌమ్య అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుధాకర్, ఉపసర్పంచ్ శంకరయ్య, హను మంతు, అమరావతి, గోపాల మిత్రలు,దీపక్, రవి,దేవరాజ్ సిబ్బంది ఆనంద్,కృష్ణ.శామల,మరియు గ్రామ రైతులు పాల్గోన్నారు.

# పేటలో జనగణనపై అవగాహన వాక్

**నారాయణపేట జిల్లా బ్యూరో మే 8(జనంసాక్షి):** జనగణనలో భాగంగా మొట్టమొదటి దశ హౌస్ లిస్టింగ్ ప్రక్రియ ఈ నెల 11వ తేదీ నుండి వచ్చే నెల 9వ తేదీ వరకు నెల రోజుల పాటు జిల్లాలో జరగనుందని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను తెలిపారు. జనగణన-2027లో ప్రతి పౌరుడు స్వయంగా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకునేలా జిల్లా ప్రజలకు అవగాహన కల్పించేందుకు జనగణనపై శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి జనగణన అవగాహన వాక్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను హాజరై, జనగణన అవగాహన వాక్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సెల్ఫ్ ఎన్యుమరేషన్ సౌకర్యాన్ని ఈ నెల 10వ తేదీ వరకు తమ వ్యక్తిగత సెల్ ఫోన్ లేదా ల్యాప్‌టాప్ ద్వారా, ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చని, పూర్తయిన తర్వాత ఒక యూనిక్ ఐడీ జనరేట్ అవుతుందని, అందరూ ఈ స్వీయ గణనలో నమోదు చేసుకోవాలని కోరారు. ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు ఆ ఐడీ చూపిస్తే సరిపోతుందని అన్నారు. ఈ గృహ గణనలో భాగంగా ఎన్యుమరేటర్లు సుమారు 33 ప్రశ్నలు అడుగుతారని, ఇంట్లో మంచి నీటి సౌకర్యం, కారు, టీవీ, సెల్ ఫోన్ వంటి పలు కనీస సౌకర్యాల గురించి సమాచారం నమోదు చేస్తారని తెలిపారు. ప్రజలు ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని, సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్యుమరేటర్లు సేకరించిన వివరాలను



ఆర్టీఐ చట్టం కింద కూడా ఎవరికీ ఇచ్చే అవకాశం ఉండదని తెలిపారు. ఈ హౌస్ లిస్టింగ్ 2027 ఫిబ్రవరిలో జరిగే ప్రధాన జనాభా గణనకు మొదటి దశ అని, ఎన్యుమరేటర్లు అడిగే ప్రశ్నలకు ప్రజలు సరైన సమాధానాలు చెప్పి సహకరించాలని, ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ కోరారు. అదే విధంగా జనగణనపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన అవగాహన వాక్‌లో అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఓ కాఘ వాహన్, నారాయణ పేట మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, వైస్ చైర్‌పర్సన్ మంజుల, కౌన్సిలర్లు సత్య రఘుపాల్, కల్పన, సత్యమ్మ, గొల్ల రవి, డీ వై ఎస్.వో వెంకటేష్ శెట్టి, మున్సిపల్ కమిషనర్ శంకర్, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సిబ్బంది, యువత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ జిల్లా కమిటీ కోసం ఈ నెల 11 నుంచి దరఖాస్తుల ప్రక్రియ షురూ

**వనపర్తి బ్యూరో మే 8 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్న మైనార్టీ సమాజమంతా కాంగ్రెస్ పార్టీ శ్రేయస్సుకోసం, పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని ఏఐసీసీ మైనార్టీ మొహమ్మద్ అబ్బర్వర్ మోయిజ్ అన్నారు. శుక్రవారం ఏఐసీసీ మైనార్టీ మొహమ్మద్ అబ్బర్వర్ మోయిజ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయానికి మొట్టమొదటిసారి రావడంతో మైనార్టీ నాయకులు ఘన స్వాగతం పలికి, శాల్వా పూల బొకేతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఏఐసీసీ మైనార్టీ మహమ్మద్, వనపర్తి జిల్లా మైనార్టీ సెల్ అబ్బర్వర్‌గా మోయిజ్ రావడంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి శాలువాతో సన్మానించారు. వనపర్తి జిల్లాకు సంబంధించిన అన్ని మండలాల, ఆయా మున్సిపాలిటీ మైనార్టీ సెల్ నాయకులు పనిచేస్తున్న తీరు, పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఏఐసీసీ మైనార్టీ మహమ్మద్, వనపర్తి జిల్లా మైనార్టీ విభాగ అబ్బర్వర్ మోయిజ్ మాట్లాడుతూ... జిల్లా, పట్టణ, మండలాల మైనార్టీ సెల్ విభాగంలో పనిచేసేందుకు



ఆసక్తి ఉన్న ఆశావాహులందరూ దరఖాస్తు చేసుకోవాలని కోరమైందన్నారు. నూతన కార్యవర్గం ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 11 నుంచి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమై 20వ తేదీ వరకు ముగుస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర మైనార్టీ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ రియాజుద్దీన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు శంకర్ ప్రసాద్ ,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎండి బాబా, కమ్మర్ రెహమాన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి ఉన్నారు.

## నూతన ఎస్ఐ తోట తిరుపతిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



**బెజ్జంకి,మే8,(జనంసాక్షి):** బెజ్జంకి పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన తోట తిరుపతిని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గ దామోదర్,మండల అధ్యక్షులు ముక్కి రత్నాకర్ రెడ్డి,ఏఎంసీ వైస్ చైర్మన్ చిలువేరి శ్రీనివాస్ రెడ్డి,గ్రామాల నూతన సర్పంచులు,మాజీ సర్పంచులు,మాజీ ఆలయ చైర్మన్ జెల్లా ప్రభాకర్,మండల నాయకులు గుర్రాల బాలనరసింహారెడ్డి, బైర సంతోష్, పర్షసంతోష్, సంపత్ రెడ్డి, తిరుపతి,జెట్టి రమేష్, శరత్, రాజిరెడ్డి, మచ్చకుమార్, కర్రావుల సందీప్, బోనాల మల్లేశం, ఎలిగే సతీష్, లింగాల శ్రీనివాస్, బొనగం రమేష్,గుబిరె కిషన్,మాజీ సర్పంచ్ రావుల నరసయ్య,రొడ్డ మల్లేశం,పూర్మ నారాయణరెడ్డి,బండి వేణు యాదవ్,కొంకటి రాములు,నరసింగం,సోషల్ మీడియా కన్వీనర్ కుంట హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు బడిలో చదువుకోనీ సత్తా ఏంటో చూసుకో

**- చేర్యాల బాలుర పాఠశాల ఉపాధ్యాయుల బడిబాట**

చేర్యాలమే 08 (జనంసాక్షి) : చేర్యాల మండల కేంద్రశీలో ఉన్న బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందశీ ఆధ్వర్యంలో ముశీదస్తు ప్రణాళికలో భాగంగా శుక్రవారం బడిబాట కార్యక్రమం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో మండుటెండలను సైతం ఉపాధ్యాయులు లెక్క చేయకుండా ఇంటింటా గల్లీలో తిరుగుతూ విద్యార్థుల తల్లిదశీడ్రులతో మాట్లాడుతూ ఎలాంటి సమాలోచనలు చేయకుండా వారి పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చదివించినట్లయితే ఉచిత పోషకహారంతో పాటు యూనిఫామ్‌లు, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, డిజిటల్ విద్యాబోధనతో పాటు ఉపకార వేతనాలు, రవాణా భత్యము పొందటమే కాకుండా ఇంజనీరింగ్, మెడిసిన్ లాంటి ఉన్నత విద్యలోను -- ఉచిత విద్య పొందే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తుందని తెలియచేశారు."ప్రైవేట్ బడి వద్దు ప్రభుత్వ బడి ముద్దు " అనే నానుడిని గుర్తుంచుకొని సకల సౌకర్యాలు, సకల హంగులు ఉన్న సర్కారు పాఠశాలలో చదివిన విద్యార్థులే అసలు సిసలైన సరస్వతీ కుసుమాలనీ ఇటీవల వెలువడిన పదవ తరగతి ఫలితాలే ప్రభావవంతంగా నిరూపించాయి. ఈ బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగమణి, రాధిక, కనకారెడ్డి, గోవిందరాజు, కనకయ్య, ఎల్లమ్మ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన ఆలేరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**- ప్రధానోపాధ్యాయులు జి.నరహరి**



**తెలకపల్లి, మే 08,(జనంసాక్షి):** మండల పరిధిలోని ఆలేరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఇటీవల అచ్చంపేట పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందు నరహరి శుక్రవారం తెలిపారు. రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఎంపికైన విద్యార్థులు, జయశ్రీ 9వ తరగతి విద్యార్థిని అండర్ 16 సంవత్సరాల బాలిక విభాగంలో లాంగ్ జంప్ లో, ఎల్ల స్వామి అనే 9వ తరగతి విద్యార్థి అండర్ 16 సంవత్సరాల బాలుర విభాగంలో జావలిన్ త్రో, బి నాగరాజు 9వ తరగతి అండర్, 18 సంవత్సరాల బాలుర విభాగంలో జావలిన్ త్రో లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు వారు తెలిపారు. ఈనెల (మే) 10న హన్మకొండలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీల్లో ఈ విద్యార్థులు పాల్గొననున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను గ్రామ సర్పంచ్ తగిలి ఆనంద్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ అమృతమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. నరహరి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఎ.బాలయ్య పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు, విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

## మామిడిగిలో పాడి రైతులకు అవగాహన



**న్యాల్‌కల్, మే 08, (జనంసాక్షి) :** "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక".. జిల్లా పశు సంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి వారి ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని మామిడిగి గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ గణేష్ హాజరై.. పశువులకు వచ్చే వ్యాధుల రకాలు, పశుపోషణ, ప్రధానంగా వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలు, జాతీయ కృతిమ గర్భధారణ, లింగ నిర్ధారిత వీర్యం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పలు పశువులకు నిర్వహించి, అవసరమైన మందులను అందజేశారు. కార్యక్రమంలో అధికార పార్టీ శ్రేణులు జగన్నాథ్ రెడ్డి, బసవరాజు, పాడి రైతులు పాల్గొన్నారు.

# జడ్చర్ల ఆధ్యాత్మిక మకుటంలో మరో మణిహారం

**- నేడు 32 అడుగుల ఏకశిలా శ్రీ హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన**



జడ్చర్ల, మే 8 (జనంసాక్షి): ఆధ్యాత్మిక జడ్చర్ల పట్టణం నేడు మరో అద్భుత ఘట్టానికి వేదిక కానుంది. పట్టణ సమీపంలోని పివిఆర్ ఎస్టేట్‌లో నూతనంగా ఏర్పాటు 32 అడుగుల భారీ ఏకశిలా శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహం శనివారం ప్రాణప్రతిష్ఠ కానుంది. ఈ విశిష్ట కార్యక్రమంతో జడ్చర్ల పేరు దక్షిణ భారత పర్యాటక పటంలో మరోసారి ప్రముఖంగా వినిపించనుంది. శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి దివ్య మంగళ శాసనము లతో ప్రారంభమైన ఈ ఉత్సవాలు నేడు ప్రధాన ఘట్టానికి చేరుకున్నాయి. శనివారం ఉదయం 9 గంటల 45 నిమిషాలకు శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి కరకమలములచే యంత్ర స్థాపన, విగ్రహ ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ, నేత్ర ఉన్మీలనం, ప్రథమ దర్శనం అత్యంత వైభవంగా నిర్వహించబడతాయి. ఇప్పటికే బాదేపల్లి



పెద్దగుట్టపై శ్రీ రంగనాయక స్వామి, పట్టణంలో శ్రీ వెంకటేశ్వర స్వామి, సత్యనారాయణ స్వామి, అయ్యప్ప స్వామి, కావేరమ్మపేట శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయాలతో పాటు సమీపంలోని గంగాపూర్ చెన్నకేశవ స్వామి ఆలయంతో ధార్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న ఈ ప్రాంతానికి, ఈ 32 అడుగుల ఏకశిలా శ్రీ హనుమాన్ విగ్రహం ఒక మకుటంలా నిలవనుంది. ప్రముఖ డాక్టర్ పెరుమాళ్ళ శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో ఈ భారీ విగ్రహ ప్రతిష్ఠాపన జరగనుంది. ఈ ప్రాంతంలో ఆధ్యాత్మికతను పెంపొందించడంతో పాటు జడ్చర్లను దక్షిణ భారతదేశంలోనే ప్రముఖ పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఈ కార్యానికి శ్రీకారం చుట్టారు.

## నిరుపేద సొంతింటి కల నెరవేరింది

**- మల్లుపల్లిలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం**
**- ప్రజా పాలన సంక్షేమ వారోత్సవాల్లో సందడి**



**చిన్నశంకరంపేట మే 8(జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసింది. దీనిలో భాగంగా ప్రజాపాలన సంక్షేమ వారోత్సవాల సందర్భంగా మండలంలోని మలుపల్లి గ్రామంలో మెట్టు బాలమణి నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని ఎంపీడీవో దామోదర్ సర్పంచ్ ఇమ్మడి నరేష్ కలిసి శుక్రవారం ప్రారంభించారు. సొంతింటి కల నెరవేరడంతో లబ్ధిదారులు అధికారులకు మిఠాయిలు తినిపించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇమ్మడి నరేష్ పాలకవర్గ సభ్యులు గ్రామ స్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశువైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

**- గ్రామ సర్పంచ్ దేవన్న గారి శేఖర్**



**కొల్చారం, మే 8,(జనంసాక్షి):** రైతులు ఉచిత పశువైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని రంగంపేట పశువైద్యాధికారిని డాక్టర్ ప్రియాంక అన్నారు.శుక్రవారం మండలకేంద్రమైన కూల్చారం హాస్పిటల్ ఆవరణలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పశుగణాభివృద్ధి సంస్థ. మెదక్ -కూల్చారం పశువైద్య, పశుసంవర్ధక వారి అద్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పశువైద్యదికారిని ప్రియాంక మాట్లాడుతూ పశు పోషకులు వేసవిలో పశువులకు వడ దెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏవైనా పశువులు అనారోగ్యంతో ఉన్నట్లు అయితే వెంటనే తమ సిబ్బందికి తెలపాలని అన్నారు. ఈ రోజు నిర్వహించిన శిబిరంలో 10 ఉచిత కృత్రిమ గర్భధారణ,28 దూడలకు నట్టాల నివారణకు మందులు త్రాగించడం,20 గర్భకోశ వ్యాధులను గుర్తించి చికిత్స,సాధారణ చికిత్సలు అన్నారు.శుక్రవారం14 పశువులకు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోరంపల్లి రాణి గోపి లైవ్ స్టాక్ అసిస్టెంట్ చెన్నయ్య, వెటర్నరీ అసిస్టెంట్ కీర్తి,సిబ్బంది మహిపాల్, గోపాల మిత్ర ప్రవీణ్, శ్రీకాంత్, పాల్గొన్నారు.


## డబుల్ బ్యారెల్ మూవీ పోస్టర్‌ను ఆవిష్కరించిన వంగ రాజేశ్వర్ రెడ్డి



**సిద్దిపేట, మే 8 (జనంసాక్షి) :** సిద్దిపేట పట్టణంలో డబుల్ బ్యారెల్ మూవీ పోస్టర్‌ను వంగ రాజేశ్వర్ రెడ్డి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ సభ్యులకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సినిమా మంచి విజయాన్ని సాధించాలని ఆకాంక్షిస్తూ మూవీ టీంకు ఆల్ ద బెస్ట్ తెలిపారు. తెలంగాణ సంస్కృతి, యువత ప్రతిభను ప్రతిబింబించేలా మంచి కథాంశంతో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక ప్రతిభకు ప్రోత్సాహం అందించే ప్రతి మంచి ప్రయత్నానికి తాను ఎప్పుడూ అండగా ఉంటానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మూవీ దర్శక నిర్మాతలు, నటులు , పాల్గొన్నారు.

## పదవి బాధ్యతలు చేపట్టిన వరిగుంతం పిఏసిఎస్ పాలకవర్గం

**- చైర్మన్ చిన్నారపు ప్రభాకర్, వైస్ చైర్మన్ ముత్యం గారి గోవర్ధన్**



**కొల్చారం, మే 8,(జనంసాక్షి):** కొల్చారం మండలంలోని వరిగుంతం ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ గా చిన్నారపు ప్రభాకర్‌నీ వైస్ చైర్మెన్‌గా ముత్యంగారి గోవర్ధన్‌ను ప్రభుత్వం తిరిగి కొనసాగిస్తున్న సందర్భంగా మిత్రబృందం సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుట్లగల్ల మోహన్, ఉప సర్పంచ్ బాంచ వీరేశం, మాజీ సర్పంచ్ అక్కంగారి శ్రీదర్ గౌడ్, సొసైటీ సిఈఓ చిన్నారపు రాములు, సాజిద్ ఖాన్ సొసైటీ డైరెక్టర్‌లు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నంకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గాలి అనిల్ కుమార్



**పటాన్చెరు మే 8 (జనంసాక్షి) :** రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ నివాసంలో శుక్రవారం నాడు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి పూల గుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్. ఆయనతోపాటు మున్నూరుకాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్, వైస్ చైర్మన్ అల్లం భాస్కర్, మున్నూరుకాపు రాష్ట్ర అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం , రుద్ర సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## న్యాల్‌కల్ పీఏసీఎస్ చైర్మన్‌గా సిద్ధి లింగయ్య స్వామి

**- వైస్ చైర్మన్‌గా దత్తారెడ్డిల ప్రమాణస్వీకారం**



**న్యాల్‌కల్, మే 08, (జనంసాక్షి) :** గత కొన్ని మాసాలుగా రాష్ట్రం లోని సహకార సంఘాల చైర్మన్‌లు, డైరెక్టర్ల పదవి కాలం ముగిసిన విషయం తెలిసిందే. కొన్ని నెలలుగా సహకార సంఘాల పాలన అధికారుల పర్యవేక్షణలో కొనసాగింది. తాజాగా.. కోర్టు ఉత్తర్వులు, ప్రభుత్వ ఆదేశం మేరకు ఇదివరకు జిల్లా డీసీఎంఎస్ చైర్మన్, సహకార సంఘాల చైర్మన్‌లు, డైరెక్టర్లను యధావిధిగా కొనసాగించాలని ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు శుక్రవారం ఉదయం న్యాల్‌కల్ మండల సహకార సంఘం చైర్మన్‌గా సిద్ధి లింగయ్య స్వామి, వైస్ చైర్మన్‌గా దత్తారెడ్డిలు ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశం మేరకు స్థానిక సహకార సంఘం కార్యదర్శి పడకంటి బస్వరాజ్ ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేపట్టి బాధితులను స్వీకరించారు. అనంతరం సంఘం పరిధిలోని పలువురు డైరెక్టర్లు సైతం ప్రమాణ స్వీకారం చేపట్టి బాధ్యతలను స్వీకరించారు. కార్యక్రమంలో పలువురు డైరెక్టర్లు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# పశువుల ఆరోగ్యమే రైతుల ఆర్థికాభివృద్ధికి బలం

**- పశువుల ఆరోగ్య పరిరక్షణపై రైతులకు అవగాహన**
**- రైతులు పశుసంవర్ధక సేవలను సద్వినియోగం చేసుకోవాలి**
**- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**



**నర్సాపూర్ మే 8 (జనంసాక్షి) :** పశువుల ఆరోగ్యమే రైతుల ఆర్థికాభివృద్ధికి బలం అని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ పేర్కొన్నారు.శుక్రవారం, 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నర్సాపూర్ మండలంలోని రాంచంద్రాపూర్ గ్రామంలో పశు చికిత్స అవగాహన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ హాజరై, ఈ శిబిరాన్ని ప్రారంభించి, దూడలు, గొర్రెలు, మేకలకు నులిపురుగుల నివారణ మందులు వేయించారు. అనంతరం ఖనిజ మిశ్రమాన్ని రైతులకు పంపిణీ చేశారు.ఈ శిబిరం ద్వారా పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్స అందించారు. ఇందులో భాగంగా పశువులకు వైద్య సేవలు అందించగా, రైతులు పాల్గొని ఈ సేవలను సద్వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. పశుసంవర్ధక రంగం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటిదని అన్నారు. పశువుల ఆరోగ్యం బాగుంటేనే రైతుకు ఆర్థికంగా లాభం చేకూరుతుందన్నారు. రైతులు పశువులకు సమయానికి టీకాలు వేయించడం, పోషకాహారం అందించడం, పరిశుభ్రత పాటించడం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పశువుల్లో వ్యాధుల లక్షణాలు కనిపించిన వెంటనే సమీప పశు వైద్య అధికారులను సంప్రదించాలని కోరారు.అలాగే సంతానోత్పత్తి సేవలను సద్వినియోగం చేసుకొని, పాల ఉత్పత్తి, పశు సంపదను పెంచుకోవాలని రైతులకు సూచించారు. ప్రభుత్వం పశుసంవర్ధక రంగ అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని, రైతులు వాటిని పూర్తిగా వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. అదే విధంగా రైతులకు పశుసంవర్ధక రంగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పశువుల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటయ్య, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## జనగణన-2027 విజయవంతానికి ప్రజలు భాగస్వాములు కావాలి

**- జిల్లా కలెక్టర్ హైమావతి**




**సిద్దిపేట బ్యూరో(జనంసాక్షి) :** జనగణన-2027 కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా ప్రజలు చురుకుగా భాగస్వాములు కావాలని, ప్రభుత్వం కల్పించిన సెల్ఫ్ ఎన్యూమరేషన్ అవకాశాన్ని వినియోగించుకుని తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ప్రధాన జనగణన అధికారి కె. హైమావతి సూచించారు.జనగణన--2027పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు రూపొందించిన ప్రత్యేక ప్రచార వాహనాన్ని శుక్రవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయం వద్ద కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ అభివృద్ధి ప్రణాళికలు, సంక్షేమ పథకాల రూపకల్పన, వనరుల పంపిణీ వంటి కీలక అంశాలకు జనగణన ఆధారంగా పనిచేస్తుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రచార వాహనాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ ప్రచార వాహనం ద్వారా సాంస్కృతిక సారథి కళాకారులు జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీలలో 20 రోజులపాటు పర్యటిస్తూ పాటలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజలకు జనగణన ప్రాముఖ్యతను వివరిస్తారని తెలిపారు.జనాభా లెక్కల నమోదు ప్రక్రియలో ప్రతి కుటుంబం తమ పూర్తి వివరాలను ఖచ్చితంగా అందించడం అత్యంత అవసరమని కలెక్టర్ తెలిపారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్‌కు ఈ నెల 10వ తేదీ వరకు అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ తమ మొబైల్ ఫోన్ల ద్వారా సంబంధిత వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు.జిల్లాలో జనాభా అధికంగా ఉన్న ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలకు జనగణన అవసరం, ప్రయోజనాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలని సాంస్కృతిక సారథి కళాకారులకు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో డీపీఆర్‌ఓ రవికుమార్, కలెక్టరేట్ ఏఓ రాజ్‌కుమార్, డీపీఆర్‌ఓ కార్యాలయ సిబ్బంది రాంబాబు పాల్గొన్నారు. అలాగే సాంస్కృతిక సారథి కళాకారులు కళాంజలి రాజేష్, వెంకటాపురం రవి, దప్పుబాబు, కొమ్ము రవి, ఎల్లం, రవి, తిరుమలేష్, భార్గవి, క్రాంతి తదితరులు హాజరయ్యారు.

## పంచాయతీలో పెద్దల సమక్షంలో భార్యపై కత్తితో భర్త దాడి

**- భార్య మమత ఫిర్యాదు మేరకు భర్త పై కేసు నమోదు**

**రేవల్లి, మే 08 (జనంసాక్షి) :** గోపాల్ పేట మండలంలోని లక్ష్మీ తండాకు గ్రామ పంచాయతీకి చెందిన మూడవత్ మమత(24), తన భర్త మూడవత్ శ్రీను (27), గత ఏడేళ్లుగా మద్యానికి బానిసై తనను శారీరక, మానసిక వేధింపులకు గురిచేస్తున్నాడని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. శుక్రవారం మే 8, 2026న గ్రామ పంచాయతీ వద్ద పెద్దల సమక్షంలో రాజీ కోసం మాట్లాడుతుండగా భర్త శ్రీను ఒక్కసారిగా కత్తితో దాడికి తెగబడ్డాడు. ఈ దాడిలో మమతకు ఎడమ చేయి, ఛాతీ భాగంలో తీవ్ర గాయాలు అయ్యాయి. ఆమెను రక్షించబోయిన మరో ఇద్దరు బంధువులకు కూడా గాయాలయ్యాయి. ఈ దారుణానికి ఒడిగట్టిన తన భర్తపై కఠిన చర్యలు తీసుకోవాలని భార్య మమత ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గోపాల్ పేట ఎస్సై జగన్మోహన్ తెలిపారు.

## అక్రమ మట్టి తరలిస్తున్న టిప్పర్ హిటాచి స్వాధీనం ఒకరిపై కేసు నమోదు





**తూప్రాన్ మే 8(జనంసాక్షి):** అనుమతి లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పరు పట్టుకున్నట్లు ఎస్సై గంగా రాజు తెలిపారు. తూప్రాన్ పట్టణ పరిధిలోని వెంకటాపూర్ పీటీ, టాటా కాఫీ సమీప ప్రాంతంలో రాత్రి వేళల్లో అక్రమంగా మట్టి తరలింపు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో తూప్రాన్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా మట్టి తరలిస్తున్న ఒక టిప్పర్ వాహనం, మట్టి తవ్వకాలకు ఉపయోగిస్తున్న హిటాచి వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి తిరుపతి గౌడు అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నాము. అనుమతులు లేకుండా అక్రమ మట్టి తవ్వకాలు, రవాణా నిర్వహించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పల్లా



**నర్మేట మే 08 (జనంసాక్షి) :** జనగామ జిల్లా నర్మెట్ట లోని కేఎస్ఆర్ గార్డెన్స్ లో శుక్రవారం జరిగిన చేర్యాల మండలం పెద్ద రాజుపేట గ్రామ సర్పంచ్ గార్నెపల్లి పద్మ కుమారుడు రాము వివాహానికి ముఖ్య అతిధిగా జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్బంగా నూతన వధూవరులను ఎమ్మెల్యే ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

## నిరుపేదలకు సీఎం సహాయనిధి అండ..

**- రూ.1.50 లక్షల ఎల్‌ఓసి అందజేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**



**రామచంద్రాపురం,మే 8(జనంసాక్షి):** ఆపత్కాలంలో నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతోందని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రాపురం ఎస్ఎన్ కాలనీకి చెందిన నగారిగారి మరియమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా, చికిత్స కోసం ఎమ్మెల్యే జీఎంఆర్ ద్వారా సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 1.50 లక్షల విలువైన ఎల్‌ఓసి పత్రాలను శుక్రవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో రామేశ్వరంబండ కౌన్సిలర్ అంతి రెడ్డి పాల్గొన్నారు.

## ధాన్యం అనులోడినింగ్‌కు 20.000 మెట్రిక్ టన్నుల 2 గోదాంలు ఏర్పాటు : జిల్లా కలెక్టర్

**మెదక్ మే 8(జనంసాక్షి) :** ధాన్యం అన్లోడింగ్‌లో సమస్యల నివృత్తి చేయడానికి జిల్లాలో 20,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన రెండు గోదాములు ధాన్యం దిగుమతి కోసం ఇంటర్ మీడియట్ గోదాములు ఏర్పాటు చేయటం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు మరియు ధాన్యం మిల్లులకు తరలింపు ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతున్నదని, అన్నారు. మెదక్ జిల్లా, మెదక్ మండలం లోని ప్యాక్స్ రాయిన్ పల్లి కొనుగోలు కేంద్రంలో 38 మంది రైతుల నుండి 3340 బస్తాలు కొనుగోలు చేసి, 2408 బస్తాలు మిల్లులకు తరలింపు పూర్తి చేయటం జరిగింది అని తెలిపారు. 12 మంది రైతులకు సంబంధించిన 746 బస్తాలు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయటం జరిగింది అని, ఇవి త్వరలోనే చెల్లింపు పూర్తి అవుతుందని తెలిపారు. మెదక్ జిల్లా, మెదక్ మండలం లోని ప్యాక్స్ రాజ్ పల్లి కొనుగోలు కేంద్రంలో 195 మంది రైతుల నుండి 15,560 బస్తాలు కొనుగోలు చేసి,



14,020 బస్తాలు మిల్లులకు తరలింపు పూర్తి చేయటం జరిగింది అని తెలిపారు. 180 మంది రైతుల కు సంబందించిన 13,259 బస్తాలు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయటం జరిగింది అని, 130 మంది రైతులకు, 10,857 బస్తాలకు 1.03 కోట్ల చెల్లింపు పూర్తి అయినదని తెలిపారు. ఈరోజు నాటికి 13,532 మంది రైతుల నుండి 67,489.480 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు పూర్తి చేసి, 65441.920 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు తరలించటం జరిగిందని అన్నారు. ధాన్యం ఆన్ లోడింగ్ వేగవంతం చేయటం లో భాగంగా జిల్లాలో 20,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన రెండు గోదాములు ధాన్యం దిగుమతి కోసం ఇంటర్ మీడియట్ గోదాములు ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు. ఇప్పటికీ 5341 రైతులకు నేరుగా వారి అకౌంట్ల యందు 62.87 కోట్ల చెల్లింపులు పూర్తి చేశామని, మిగితా ధాన్యం చెల్లింపు పూర్తి చేయటానికి, ట్యాబ్ ఎంట్రీ ఆన్లైన్ పూర్తి చేయాలని కేంద్రాల ఇంచార్జీలకు తాకు సూచనలు తెలియజేయటం జరిగింది. జిల్లాలో మిల్లుల వద్ద తగినంత హమాలీ లేకపోవటం వల్ల ధాన్యం దిగుమతి ఆలస్యం అవుతుంది అని తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి మిల్లు యజమానులకు తగు ఆదేశాలు జారీ చేశామని తెలియజేశారు. ధాన్యం తరలింపు కోసం అదనపు లారీలను సమకూర్చాలని కాంట్రాక్టర్లకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రములో జిల్లా సివిల్ సప్లై డి ఎం జగదీష్ డి స్ ఓ నిత్య నందం అధికారలు ఉన్నారు

# ప్రణాళికాబద్ధంగా ఏసంగి ధాన్యం కొనుగోలు

**- రైతుల వద్ద నుండి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం...**
**- జిల్లాలో రోజుకు 480 లారీల ధాన్యం తరలించడం**
**- ఇతర రాష్ట్రాలలో కొనసాగుతున్న ఎన్నికల సందర్భంగా హమాలీల కొరత**
**- ధాన్యం తూకంలో పారదర్శకంగా జరిగేందుకు పటిష్ట చర్యలు**
**- జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్**



**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, మే 8 (జనంసాక్షి):** రైతు సంక్షేమంలో భాగంగా మెదక్ జిల్లాలో 533 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ క్రమంలో చివరి గింజ వరకు కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ ఒక ప్రకటనలో తెలిపారు.

శుక్రవారం జిల్లాలోని ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై కలెక్టర్ గారు ఒక ప్రకటన విడుదల చేస్తూ రైతుల వద్ద నుండి చివరి గింజ వరకు కొనుగోలు చేసే విధంగా కార్యాచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాలలో సంబంధిత నగదును జమ చేసే విధంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వేసవి దృష్ట్యా ఉదయం, సాయంత్రం వేళలలో ధాన్యం కొనుగోలు, రవాణా ప్రక్రియ కొనసాగించడం జరుగుతుందని, హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో ఇప్పటి 67,489,480 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చెసి 62.87 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేయడము జరిగింది అని తెలిపినారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా టార్పాలిన్ కవర్ల తో కప్పి ఉంచాలని కేంద్రాల నిర్వహకులకు తెలియజేయటం జరిగింది. ధాన్యం కొనుగోలు, రవాణా అంశాలలో వేసవి ఉష్ణోగ్రతతో పాటు ఇతర రాష్ట్రాలలో కొనసాగుతున్న ఎన్నికల సందర్భంగా రైస్ మిల్లుల నందు హమాలీల కొరత ఏర్పడిందని తెలిపారు. అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న ధాన్యం త్వరగా ఆరబెట్టి రైస్ మిల్లులకు తరలించే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. రాష్ట్రంలోని రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని, వరి ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని తెలిపారు.

**ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అందుబాటులో పరికరాలు:** జిల్లాలో అవసరం మేరకు అన్ని పరికరాలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. టార్పాలిన్లు 15540, తూకం వేసే యంత్రాలు 668 ప్యాడీ క్లీనర్లు 278 తేమ శాతం చూసే మెషిన్లు 664 అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని రైతులు వీటిని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధరకే ధాన్యాన్ని విక్రయించాలని కలెక్టర్ సూచించారు.

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే

**- ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం**
**- హేమారెడ్డి మల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం**



**నాగల్గిద్ద మే 08 (జనంసాక్షి) :** నాగల్గిద్ద మండల పరిధిలో పలు కార్యక్రమాలు శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రబొగడ గ్రామం, గోమసాదు తండాలో లబ్ధిదారులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, రిబ్బన్ కట్ చేసి సామూహిక గృహ ప్రవేశాలు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, లబ్ధిదారులు సంతోషంగా నూతన గృహాల్లో నివసించాలని ఆకాంక్షించారు. అనంతరం ఎర్రబొగడ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే సందర్శించారు. విద్యార్థుల భద్రత, పాఠశాల సౌకర్యార్థం నూతనంగా నిర్మించనున్న స్కూల్ కాంపౌండ్ వాల్ (ప్రహరీ గోడ) పనులకు ఆయన భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, విద్యార్థులు మెరుగైన వసతులతో చదువుకోవాలన్నదే తమ ఉద్దేశమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. హేమ రెడ్డి మల్లమ్మ వంటి మహా భక్తురాలి జీవితం అందరికీ ఆదర్శప్రాయమని, ఆమె ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,రాజకీయ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చిత సమ్మర్ కంప్యూటర్ కోర్సు తరగతులను ప్రారం బించిన రాజ్‌కుమార్ రెడ్డి

**నారాయణపేట మే 8(జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కొలంపల్లి అష్రఫియా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో కొలంపల్లి, పరిసర ప్రాంతాల విద్యార్థుల కోసం మదర్సా దారుల్ ఉలూమ్ అష్రఫియా కొలంపల్లిలో అష్రఫియా కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్‌ను శుక్రవారం దర్గా సజ్జదా జలాల్ హుసేనీ,భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రాజ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అష్రఫియా ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి హాజీ మహమ్మద్ షఫీ చాంద్ మాట్లాడుతూ వేసవి సెలవులను విద్యార్థులు ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఉచిత కంప్యూటర్ కోర్సు మే 9 శనివారం నుండి ప్రారంభమవుతుందని తెలిపారు. ఆరో తరగతి నుండి డిగ్రీ వరకు చదువుతు న్న విద్యార్థులు ఈ ఉచిత కంప్యూటర్ కోర్సులో పాల్గొన వచ్చుని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అహ్మద్ హుస్సైనీ అష్రఫీ, మహమ్మద్ తాజుద్దీన్, ఫజల్ అహ్మద్, సయ్యద్ దస్తగీర్ హుస్సైనీ, హాఫిజ్ జలాల్‌తో పాటు భష్మరాజ్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సమీకృత మార్కెట్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## - స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి





**వనపర్తి బ్యూరో మే 8 (జనంసాక్షి) :** సకల సదుపాయాలతో రూపొందించిన సమీకృత మార్కెట్ సముదాయాన్ని వ్యాపారస్థులు, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి కోరారు. వనపర్తి పట్టణంలోని పాత మార్కెట్ యార్డు ప్రాంతంలో నూతనంగా సకల సదుపాయాలతో నిర్మించిన సమీకృత మార్కెట్ సముదాయంలోని మొదటి అంతస్తులో శుక్రవారం రిజిస్ట్రేషన్ అస్యూరెన్స్ కార్యాలయాన్ని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్తకాపు శివసేనారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మాధవితో కలిసి ప్రారంభోత్సవం చేశారు. అర్చకులు వేద మంత్రాలతో ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ సమీకృత మార్కెట్ సముదాయం పూర్తి అయి దాదాపు సంవత్సరం పైగా అవుతున్నప్పటికీ షాపుల అద్దె ఎక్కువగా ఉండటంతో షాపులు తీసుకోడానికి వ్యాపారస్తులు ఎవరు ముందుకు రాలేదన్నారు. పరిస్థితిని గమనించి జిల్లా కలెక్టర్ తో సమన్వయం చేసుకొని నిర్ణయించిన రేట్లలో సగానికి తగ్గించి ప్రతిపాదనలు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ను పంపించగా అట్టి ప్రతిపాదనలు ఆమోదించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సమీకృత మార్కెట్ లో షాపులు పొంది ప్రార్భోత్సవాలు చేసుకున్న రిజిస్ట్రేషన్ కార్యాలయ సిబ్బంది, దస్తావేజు లేఖరులకు శుభాకాంక్షలు తెలిపారు. సమీకృత మార్కెట్ సముదాయంలో ఇంకా డిమాండు ఉందని, జిల్లా కలెక్టర్ తో మాట్లాడి అవసరమైన వారందరికీ షాపులు కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమీపంలో ఉన్న టౌన్ హాల్ ను సైతం వినియోగంలోకి తీసుకువస్తామని అదేవిధంగా దాని చుట్టూ ఉన్న ఖాళీ స్థలంలో బంగారు షాపులను నిర్మించి ఇక్కడే గోల్డ్ బజార్ ఏర్పాటుకి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ప్రస్తుతం కొన్ని వసతి గృహాలు అద్దె భవనాల్లో ఉన్నాయని, త్వరలోనే ప్రభుత్వ భవనాల్లోకి మార్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్తకాపు శివసేనారెడ్డి మాట్లాడుతూ సమీకృత మార్కెట్ సముదాయంలో షాపులు పొందిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ దాదాపు ఒకటిన్నర సంవత్సరాల నుండి నిరుపయోగంగా పడిఉన్న సమీకృత మార్కెట్ సముదాయాని శాసన సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకోవడం వల్ల షాపు ధరలు తగ్గించి లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా షాపుల కేటాయింపు చేయడం జరిగిందన్నారు. సామాన్యంగా గ్రౌండ్ ఫ్లోర్ లో ఉన్న షాపులకు మాత్రమే డిమాండు ఉంటుందనీ కానీ పై అంతస్తులో తీసుకోడానికి సామాన్యంగా ఎవరు ఇష్టపడరు అన్నారు. అందుకే పై అంతస్తులో రిజిస్ట్రేషన్ శాఖ పెట్టడం వల్ల డిమాండు పెరిగి అన్ని షాపులకు డిమాండు పెరిగిందన్నారు. పట్టణం మధ్యలో సమీకృత మార్కెట్ ఉండటం చాలా బాగుందని తెలిపారు. వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత పాలకులు అసంపూర్తిగా వదిలిన భవనానికి దాదాపు 23 లక్షలు అదనంగా ఖర్చు చేసి ట్రాన్స్ ఫార్మా సైతం ఏర్పాటు చేసి నేడు వినియోగంలో తెచ్చినందుకు శాసన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాధవి, జిల్లా రిజిస్ట్రార్ ఫణీంద్ర, సబ్ రిజిస్ట్రార్ చంద్రశేఖర్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ గణనను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

## - కలెక్టర్ ప్రియాంక



**నారాయణపేట జిల్లా బ్యూరో మే 8(జనంసాక్షి):** జిల్లాలోని ప్రతి ఒక్కరూ స్వీయ గణన చేసుకోవాలని, అభివృద్ధికి మూలమైన జన గణనలో పాల్గొనాలని ఎవరికి వారు స్వయంగా వివరాలు నమోదు చేసుకునేలా అందు బాటులోకి తెచ్చిన ఆన్ లైన్ వెబ్సై {Ùhttps://se.census.gov.in ద్వారా తమ వివరాలను నమోదు చేసుకావాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక సూచించారు. జనగణన ప్రక్రియను సులభంగా, సమగ్రంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం డిజిటల్ స్వీయగణన విధానాన్ని అందు బాటులోకి తెచ్చిందని అన్నారు. ఆన్లైన్ ద్వారా ప్రజలు తమ వ్యక్తిగత, కుటుంబ వివరాలను వెబ్ పోర్టల్ లో కానీ , మొబైల్ యాప్ ద్వారా స్వయంగా నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించా రని కలెక్టర్ తెలిపారు. ఈ నెల 10వ తేదీ వరకు స్వీయ నమోదు చేసుకోవచ్చని సూచించారు. జనగణనకు సంబంధించిన సమాచారాన్ని 15 నిమిషాల వ్యవధిలో పూర్తి చేసుకోవచ్చని అన్నారు. వివరాలు నమోదు చేసిన అనంతరం ప్రత్యేకమైన సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐడి జారీ చేయబడుతుందని తెలిపారు. ప్రభుత్వంచే నియమించబడిన ఫీల్డ్ ఎన్యుమరేటర్లు మే 11 నుంచి జూన్ 9వ తేదీ మధ్యకా లంలో క్షేత్రస్థాయిలో ఇంటికి వచ్చిన సమయంలో వారికి సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐ.డి నెంబర్ తెలియజేయాలని సూచించారు. ప్రజలు తమ వివరాలను ప్రస్తుతం ఆన్లైన్ పోర్టల్ ద్వారా స్వీయ నమోదు చేసుకుంటే, ధృవీకరణ సమయంలో వారు ఇంట్లో భౌతికంగా ఉండాల్సిన అవ సరం ఉండదని, ఆన్‌లైన్‌లో నమోదు చేసిన సమాచారా న్ని సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐ.డి ద్వారా ఎన్యూమరేటర్ పరిశీలించి ధృవీకరిస్తారని అన్నారు. జనగణన ప్రక్రియలో సాంకేతికతను వినియోగించి సమగ్రతను పెంచడం, ప్రతి పౌరుడి వివరాలు జనగణనలో చేరేలా చూడడమే లక్ష్యంగా ప్రభుత్వం అందు బాటులోకి తెచ్చిన డిజిటల్ స్వీయ గణన ప్రక్రియను జిల్లాలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ప్రతి ఒక్కరి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని భరోసా కల్పించారు. సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, సమగ్ర అభివృద్ధి సాధించేందుకు ఎంతగానో దోహదపడే జన గణనలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని, జిల్లాలో ఈ ప్రక్రియ విజయ వంతం అయ్యేందుకు జిల్లా ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు.

# గంగ కత్వ కాలువ ఆధునీకరణకు ప్రభుత్వం సమ్మతి

- జగ్గారెడ్డి కోరిక మేరకు రూ.42 కోట్ల విడుదలకు ప్రభుత్వం అంగీకారం
- 3000 ఎకరాలకు గంగ కత్వ ద్వారా సాగునీరు
- దశాబ్దాలుగా ఆధునీకరణ కు నోచుకోని నిజాం కాలం నాటి గంగ కత్వ కాలువ

**సంగారెడ్డి టౌన్ మే 08 (జనంసాక్షి):** సదాశివపేట మండలం సూరారం గ్రామం నుండి మొదలయ్యే నిజాం కాలం నాటి గంగ కత్వ కాలువ ఆధునీకరణ కు జగ్గారెడ్డి చొరవతో ఎట్టకేలకు మోక్షం లభించింది. నిజాం కాలం లో నిర్మించిన ఈ కాలువ ఇప్పటివరకు మరమ్మత్తు కు నోచుకోలేదు. దశాబ్దాల పాటు మరమ్మత్తుల కోసం అధికారులు ప్రతిపాదనలు పంపుతున్న పనులకు మోక్షం కలుగలేదు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉన్నతాధికారులతో సెక్రటేరియట్ లో జగ్గారెడ్డి సమావేశం అయ్యారు. గంగకత్వ కాలువకు చేపట్టబోయే ఆధునీకరణ పనులపై ఈ సమావేశంలో చర్చించారు.

**ఆధునీకరణ పనులు ఇలా..**

గంగ కత్వ కాలువ సదాశివపేట మండలం సూరారం గ్రామం లో ప్రారంభం అయ్యి 11 గ్రామాలను కలుపుతూ సదాశివపేట మండలం లోని మాచిరెడ్డి పల్లి గ్రామం వరకు సుమారు 15 కిలో మీటర్ల పొడవునా విస్తరించి ఉంది. గంగకత్వ కాలువకు 33 చెరువుల నుండి ఫీడర్ చానల్స్ ఉన్నాయి. ఆధునీకరణ పనుల్లో భాగంగా కాలువకు లైనింగ్ పనులు చేపడతారు. కాలువ పైన అవసరం ఉన్న చోట కొత్త బ్రిడ్జి ల నిర్మాణం, పాత వాటికి మరమ్మత్తు పనులు చేస్తారు. దీనితో పాటు కాలువ పొడవునా తుములకు రిపేర్లు చేస్తారు. ఈ కాలువ పనులు పూర్తయితే 3000 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించవచ్చు.

**సీఎం రేవంత్ రెడ్డి తో శంకుస్థాపన...**

సీఎం రేవంత్ రెడ్డి త్వరలో సంగారెడ్డి కి రానున్న నేపథ్యం లో గంగకత్వ పనులకు సైతం సీఎం తో శంకుస్థాపన చేయించేందుకు జగ్గారెడ్డి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు త్వరత గతిన ఏర్పాట్లు చేసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో జరిగిన సమావేశం లో అధికారులకు జగ్గారెడ్డి సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకట స్వామి చేతుల మీదుగా గంగ కత్వ పనులకు శంకుస్థాపన జరుగుతుందని జగ్గారెడ్డి అధికారులకు వివరించారు.

# బాల్య వివాహ నిర్మూలన పై అవగాహన కార్యక్రమం

## - నిర్వహించిన మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు



**కేటీదొడ్డి మే 08(జనంసాక్షి):** గ్రామీణ ప్రాంతాల్లో బాల్యవివాహాలు నిర్మించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బాల పరిరక్షణ విభాగాధికారి పద్మా అన్నారు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధి హామీ కూలీలకు పూజారి తాండ కేటుదొడ్డి మండలంలో అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయి 21 సంవత్సరాలు వచ్చేవరకు చదివించాలని అంతకన్నా ముందు వివాహం చేస్తే చట్టరీత నేరమని అందుకు రెండు సంవత్సరాలు జైలు శిక్ష మరియు లక్ష రూపాయల జరిమానా ఉంటుందని తెలుపుతూ పిల్లలకు ఎలాంటి సమస్యలున్నా 1098కి లేదా 100 నెంబర్ కు సమాచారం అందించాలని తెలియజేశారు. బాలికల్ని రక్షిద్దాం చదివిద్దాం. సుకన్య సమృద్ధి యోజన పథకం తల్లిదండ్రుల ఆర్థిక పొదుపు పథకంగా పుట్టినప్పటి నుండి పది సంవత్సరాల లోపు ఆడపిల్ల పేరుపై పోస్ట్ ఆఫీస్ లో అకౌంట్ ఓపెన్ చేయించాలని తెలియజేశారు. గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ నిషేధ చట్టం ప్రకారం తల్లి గర్భం నుండే అమ్మాయి అబ్బాయి అనే తేడా లేకుండా ఇద్దరినీ సమానంగా రక్షించాలి, పోషించాలి, చదివించాలని తెలియజేశారు. అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రా జూనాయక్, డి హెచ్ ఈ డబ్ల్యూ సరోజ, చైల్డ్ హెల్ప్ లైన్ సరాగిణి, ఫీల్డ్ అసిస్టెంట్ దీప్లా నాయక్ మరియు ఉపాధి హామీ కూలీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తాండ్ర పాఠశాలను తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా మార్చిన సీఎంకి ధన్యవాదాలు

## - రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు.కాయితి ఆశాదీప్ రెడ్డి

కల్వకుర్తిరూరల్,జనంసాక్షిన్యూస్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ పబ్లిక్ స్కూల్’ టి పి ఎస్ కార్యక్రమంలో భాగంగా, స్థానిక తాండ్ర జిల్లా పరిషత్ పాఠశాలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తూ,తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా( టీపీఎస్)మార్చినందుకు తాండ్ర గ్రామ సర్పంచ్ కాయితి ఆశాదీప్ రెడ్డి గ్రామ ప్రజల తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.కార్పొరేట్ విద్య: ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా, ఇంగ్లీష్ మీడియంలో, ఉచితంగా నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో,సమగ్ర విద్యా విధానం: ప్రీ-ప్రైమరీ (Nursery) నుండి 12వ తరగతి వరకు విద్యను అందించేలా,సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, రవాణా సౌకర్యాలను కల్పిస్తుండటంతో గ్రామీణ తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.గ్రామాల్లోని పేద విద్యార్థులకు కూడా ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య అందుబాటులోకి వస్తోందని, దీనివల్ల ప్రైవేట్ స్కూళ్లకు ఫీజులు కట్టే భారం తప్పుతుందని గ్రామ సర్పంచ్ కాయితి ఆశాదీప్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.తాండ్ర జెడ్పి స్కూల్ ని తెలంగాణ పబ్లిక్ స్కూల్ టిపిఎస్ మార్చడానికి సహకరించిన ప్రభుత్వ పెద్దలు రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి కి,కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి.తెలంగాణ పంచాయతీ ట్రిబ్యునల్ చైర్మన్ సూదిని రాంరెడ్డి, సూదిని మనోహర్ రెడ్డి కి, గ్రామ ప్రజల సీఎంకి కృతజ్ఞతలు తెలిపారు.